వంద రోజుల్లోనే కాంగ్రెస్‌పై ప్రజావ్యతిరేకత

- మూడోసారి మోదీని ప్రధాని చేద్దాం
- గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్

రోడ్‌షోలో మాట్లాడుతున్న గుజరాత్ సీఎం భూపేంద్రపటేల్, చిత్రంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 25 : కాంగ్రెస్ ప్రభుత్వంపై కేవలం వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్ అన్నారు. ఒక్క పథకం కూడా సక్రమంగా అమలు చేయకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై అనతికాలంలోనే ప్రజలు విసుగు చెందుతున్నారని ఆరోపించారు. గురువారం నాగర్‌కర్నూల్ బీజేపీ అభ్యర్థి భరత్‌ప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తూ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను రేవంత్ మోసం చేశారని ధ్వజమెత్తారు. ప్రచారం మాత్రం ఆర్భాటంగా చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఎక్కడా పథకాలు అమలు కావడం లేదని విమర్శించారు. అందుకే ప్రజల్లో అప్పుడే వ్యతిరేక వచ్చిందని తెలిపారు. ప్రపంచంలోనే పవర్‌ఫుల్ నేత మోదీ అన్నారు. దేశంలో మోదీ గాలి వీస్తున్నదని, అబ్‌కీ బార్ చార్‌సౌ పార్ అంటూ ధీమా వ్యక్తం చేశారు. ముచ్చటగా మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా భరత్‌ను గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో మాజీ ఎంపీ రాములు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీపాచారి, నాయకులు ఉన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ, ఏప్రిల్ 25 : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతు వేదికలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గుండె నిర్మలావి జేందర్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా వివిధ శాఖల ప్రగతి నివేదిక చదివి వినిపించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య రానివ్వకుండా ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని చెప్పారు. ప్రజాసమస్యలపై నిర్లక్ష్యం వహించకుండా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఇసాక్‌హుస్సేన్, వైస్ ఎంపీపీ బక్కమ్మ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ గురువయ్యగౌడ్, ఎంపీటీసీలు లక్ష్మణ్, లక్ష్మణ్‌నాయక్, లలితాబాల్‌సింగ్, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

30న మహనీయుల జయంత్యుత్సవాలు

కొల్లాపూర్, ఏప్రిల్ 25: కొల్లాపూర్ పట్టణంలోని మహబూబ్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 30న మాదిగల రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. గురువారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహనీయుల జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఉత్సవాలకు దళిత, బహుజన, ప్రజా సంఘం నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో తెలంగాణ దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రాముమాదిగ, బీఆర్ఎస్ నాయకులు జంబులయ్య, కారంగి బ్రహ్మయ్య, కురుమయ్య, సహదేవుడు, లక్ష్మయ్య, చిన్నసర్సింహ, నాగరాజు, మద్దిలేటి పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

కొల్లాపూర్, ఏప్రిల్ 25: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈనెల 27న ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్వహించనున్న బస్సు యాత్ర, రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు డి.శేఖర్ గురువారం ప్రకటనలో బీఆర్ఎస్వీ నాయకులు, కార్యకర్తలను కోరారు.

తేది: 25-04-2024
బహిరంగ ప్రకటన
సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎల్‌ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అచ్చంపేట శాఖ వారు న్యాయాభిప్రాయం కోసం నాకు శ్రీ పట్లావత్ లోక్యా నాయక్ తండ్రి శ్రీ రెడ్యా యొక్క ఫైలుచేసిన నం. 7001290001090 గల దానిని అప్పగించారు. సమర్పించిన డాక్యుమెంట్లలో ఒక లింక్ డాక్యుమెంట్లు అనగా SRO అచ్చంపేట పరిధిలోని, నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట టౌన్, మండలం & మున్సిపాలిటీలోని సర్వే నం.లు 35/A, 35/B & 35/C లో గల 161.33 చ.గజాలు లేదా 135.17 చ.మీటర్ల విస్తీర్ణపు ప్లాట్ నం. 64 యావత్తు మరియు సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నం. 63, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్, **తూర్పు:** 25' వెడల్పు రోడ్, **పశ్చిమం:** ప్లాట్ నం.65 గల దానికి సంబంధించి శ్రీ కె.నరహరి పేరున శోభారాణి & అశోక్ కుమార్ ద్వారా అమలుచేయబడిన నం. **550/2001 తేది: 26-04-2001** గల సేల్ డీడ్ మరియు శ్రీ కెతాపత్ గోపాల్ పేరున శ్రీ కె.నరహరి ద్వారా అమలుచేయబడిన సేల్ డీడ్ నం. **2762/2011 తేది: 04-11-2011** యొక్క ధృవీకృత కాపీ ఉన్నది. ఎంక్వైరీ చేసిన తర్వాత ఒరిజినల్ పోయినదని తెలియజేయడమైనది. డాక్యుమెంట్ చట్టవిరుద్ధ స్వాధీనం కలిగి ఉన్న వ్యక్తి/వ్యక్తులతో లావాదేవి చేయరాదని సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు పోయిన డాక్యుమెంటును ఆధారంగా చేసుకుని పైన తెలిపిన ఆస్తికి సంబంధించి ఏదైనా లావాదేవి కుదుర్చుకున్నట్లయితే, వారి నష్టం మేరకు అలా చేసుకోవచ్చు మరియు అట్టి లావాదేవిలు ఆమోదయోగ్యం కాజాలవు. ఒకవేళ పై డాక్యుమెంటు దొరికితే, దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా దిగువ తెలిపిన చిరునామాకు తిరిగి అప్పగించగలరు.
ఎవరైనా సదరు ఆస్తిపై ఏదైనా క్లెయిమ్/ ప్రయోజనం/ ఆక్షేపణ కలిగి ఉంటే, వాటిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా దిగువ సంతకందారుకు తెలియజేయవలెను. లేనిచో తదుపరి ఎట్టి క్లెయిమ్ స్వీకరించబడదు.
టి.ఎన్. హరిప్రియ, న్యాయవాది
కౌన్సెల్ LIC HFL (కోడ్ HYA 006)
ఇం.నం. 2-17-76/2/46, రాఘవేంద్రనగర్ కాలనీ, సర్వే ఆఫ్ ఇండియా ఎదురుగా, ఉప్పల్ రోడ్, హైదరాబాద్-500039. **ఫోన్: 9848219788**

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా సమస్త ప్రజాభీకానికి తెలియజేయునది ఏమనగా, Nagarkurnool కి చెందిన Smt. Vaheeda Begum W/o A. Samad, aged 49 years, Occ: House hold, R/o H.No.12-143/1, Nagarkurnool **Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత అక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Residential house plot in Sy.No.13 extent 200 Sq.yards, situated within the limits of Nagarkurnool town & Dist., **Bounded by: East :** 15 ft. Road, **West:** 15 ft. Road, **North:** Open place of M.A Basath, **South:** 3ft. sheri.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

రేవంత్‌కు ఆవేశం ఎక్కువ.. ఆలోచన తక్కువ

- అస్థిర భావనతో దేవుళ్లపై ఒట్లు వేస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత
- ప్రజలు సీఎంగా కేసీఆర్‌ను కోరుకుంటున్నారు
- మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఏప్రిల్ 25 : సీఎం రేవంత్‌రెడ్డికి ఆవేశం ఎక్కువ.. ఆలోచన తక్కువని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. అనాలోచితంగా రాజకీయ విజ్ఞత మరిచి సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. గురువారం కల్వకుర్తిలో తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి 4నెలలు కావస్తుందని, ఇప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కాలేదని బీఆర్ఎస్ నాయకత్వం నిలదీస్తే.. సమాధానం చెప్పలేని ముఖ్యమంత్రి రేవంత్ సంస్కార హీనంగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. డిసెంబర్ 9న రైతుబంధుతోపాటు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని ప్రకటించిన ఆయన ఎందుకు పూర్తి స్థాయిలో రైతుబంధు అమలు చేయలేదని, రుణమాఫీ మాట ఎత్తడం లేదని ప్రశ్నించారు. అగస్టు 15 నాటికి రుణమాఫీ అమలు చేస్తానని, రాష్ట్రంలో దేవుళ్లందరిపై ఒట్లు వేస్తున్నారని మండిపడ్డారు. ఆలయాల చుట్టూ పొర్లుదండాలు పెట్టినా కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని జైపాల్‌యాదవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి పూర్తి స్థాయిలో అభద్రతా భావంతో ఉన్నారని, ఎంపీ సీట్లు గెలిపించకపోతే తన ముఖ్యమంత్రి పదవి ఉడిపోతుందనే భావనతో ఎన్నికల ప్రచారంలో పిల్లి మొగ్గలు వేస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి దమ్ము ఉంటే మాజీ మంత్రి హరీశ్‌రావు విసిరినా టవాల్‌ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తామని నమ్మబలికి ప్రజలను నయవంచనకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలని జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ప్రజల్లో విద్వేషాలు నింపేలా మాట్లాడుతున్నారని, ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రజల్లో విభజన సృష్టించడం లౌకిక వాదానికి తీవ్ర విఘాతం కల్పించమేనని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోయే శక్తి కేవలం కేసీఆర్‌కే ఉందని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని తెలంగాణ ప్రజలు బలంగా కోరుకుంటున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ 14 సీట్లలో కచ్చితంగా గెలుపొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని, ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. నియోజక అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఈనెల 27న నాగర్‌కర్నూల్‌కు కేసీఆర్

బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మద్దతుగా ఈనెల 27న రోడ్‌షోలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వస్తున్నారని మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చెప్పారు. రోడ్‌షోను విజయవంతం చేసేందుకు కల్వకుర్తి నియోజవకర్గం నుంచి దాదాపు 5వేల నుంచి 8వేల వరకు బీఆర్ఎస్ శ్రేణులు కదిలి వెళ్తున్నాయని, అందుకనుగుణంగా ప్రణాళికలు వేశామని ఆయన పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి చారకొండ, వెల్దండ, కల్వకుర్తి, మాడ్గుల మండలాల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌తో కలిసి రోడ్‌షోలు నిర్వహిస్తున్నామని, బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసేలా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. గురువారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తరపున 4వ సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన వివరించారు.

సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వైస్ ఎంపీపీ గోవర్ధన్, సూర్యప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, కృష్ణయ్య, మనోహర్‌రెడ్డి, భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకులు

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 25: పార్లమెంట్ ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల పరిశీలకులు సౌరభ్, సాధారణ పరిశీలకులు రుచేశ్‌జైవన్షి, పోలీస్ పరిశీలకులు అమోగ్‌జీవన్ గోయింగ్కర్ సూచించారు. గురువారం రాత్రి నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు, పోలీస్ అబ్జర్వర్, వ్యయపరిశీలకులు అబ్జర్వర్‌లతో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, గద్వాల జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్, వనపర్తి జిల్లా ఎస్పీ రక్షితామూర్తితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులంతా సమాయత్తం కావాలని, ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చును జాగ్రత్తగా అంచనా వేయాలని, వారి ప్రతి కదలికలను గుర్తించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలన్నారు. నోడల్ ఆఫీసర్స్ ఎన్నికల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సూపర్‌విజింగ్ చేయాలన్నారు. ప్రతి ఖర్చును పరిశీలించాలని, అభ్యర్థుల క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ గురించి మూడు దినపత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో మూడు విడుతలుగా పబ్లిసిటీ చేయించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో అన్ని టీమ్‌లు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వహించాలని, అనుమానాస్పద ఖాతాలను చెక్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి పార్టీ ద్వారా అభ్యర్థి ఖర్చు చేసేప్రతి పైసాను పకడ్బందీగా ఎన్నికల వ్యయం కింద చూపించాలని ఆదేశించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో ఏడు శాసన సభ నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిక్ సర్వేయలెన్స్, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన, సహాయ ఖర్చుల పరిశీలకులు, అకౌంటింగ్ బృందాలు, ఎం సీఎంసీ, కంట్రోల్ రూమ్, ఖర్చుల పర్యవేక్షణ కమిటీలు, నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా కృషి చేయాలని తెలిపారు. మే 13న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు, వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్‌గంగ్వార్, నగేశ్, గద్వాల అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజలు, అభ్యర్థులు ఫిర్యాదు చేయొచ్చు

ఎన్నికల సందర్భంగా ఎలాంటి అనుమానాలు ఉన్నా ఫిర్యాదులను నేరుగా పరిశీలకులు రుచేశ్ జైవన్షి సెల్ నెంబర్ 879001519 లేదా observernagarkurnool@gmail.com మెయిల్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చాన్నారు. సోమశిల పర్యాటక అతిథి గృహంలో ప్రతి రోజు ఉదయం 11 నుంచి 12 గంటల సమయంలో నేరుగా కలుసుకొని ఫిర్యాదు చేయవచ్చని రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు.

మానవత్వం చాటిన కానిస్టేబుల్

అచ్చంపేట/ లింగాల, ఏప్రిల్ 25: నల్లమలలోని సలేశ్వరం లింగమయ్యస్వామిని దర్శించుకున్న వృద్ధురాలు తిరుగు ప్రయాణంలో నడవ లేక ఇబ్బందులు పడుతుంటే డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ భుజాలపై ఎత్తుకొని కొండపైకి చేర్చి మానవత్వం చాటుకున్నాడు. లింగాల మండలంలోని నల్లమల అటవీప్రాంతంలోని సలేశ్వరం జాతర చివరి రోజు బుధవారం లింగమయ్య దర్శనానికి వచ్చిన 80 ఏండ్ల ఓ వృద్ధురాలు దర్శనం అనంతరం కొండపైకి ఎక్కలేక ఎండలో చేతులతో పాకుతూ ఇబ్బంది పడుతున్నట్లు సీఐ రవీందర్ దృష్టికి వచ్చింది. దీంతో సీఐ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ రాందాస్ వృద్ధురాలిని భుజాలపై ఎత్తుకొని మెట్ల మార్గం నుంచి కొండపైకి చేర్చాడు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పలువురు నెటిజన్లు కానిస్టేబుల్ రాందాస్‌ను అభినందించారు.

వృద్ధురాలిని మోసుకొస్తున్న కానిస్టేబుల్

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

పెద్దకొత్తపల్లి, ఏప్రిల్ 25: వేసవిలో నిర్వహించే ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సత్యసాయి ట్రస్ట్ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి అన్నారు. పెద్దకొత్తపల్లి మండల కల్వకోలు గ్రామంలోని సత్యసాయి బాబా మందిరంలో ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లిష్ తరగతులను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏడాది వేసవిలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం, స్పోకెన్ ఇంగ్లిష్ అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ పుల్లయ్యశెట్టి, సత్యనారాయణ, లక్ష్మీప్రసాద్, రవి, రాము పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో మెరుగైన విద్య

కల్వకుర్తి రూరల్, ఏప్రిల్ 25 : అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేండ్ల చిన్నారులకు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్యను ఆటపాటలతో అందిస్తున్నారని ఐసీడీఎస్ కల్వకుర్తి సూపర్‌వైజర్ పద్మావతి వివరించారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రం లో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాండ్లు నిండిన చిన్నారుల తల్లిదండ్రులకు అభివృద్ధి పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, కాలనీవాసులు ఉన్నారు.

డెయిరీ సైన్స్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

నాగర్‌కర్నూల్‌టౌన్, ఏప్రిల్ 25 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు చెందిన డెయిరీ సైన్స్ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా గురువారం అధ్యాపకుడు ఇంజమూరి దశరథం ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఉయ్యాలవాడ పాల శీతలీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వాహకుల ద్వారా పాల సేకరణ, ఫ్యాట్ ఎస్ఎంఎఫ్‌ల కొలత, నిల్వ చేసే విధానం గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాల కేంద్రం మేనేజర్ నరేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించిన మున్సిపల్ సిబ్బంది

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

కొల్లాపూర్ రూరల్, ఏప్రిల్ 25: మండలంలోని అమరగిరి రహదారిలో డంప్ చేసిన చెత్తను మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు. కొల్లాపూర్ పట్టణంలో సేకరించిన చెత్తను కొద్ది రోజులుగా మున్సిపల్ సిబ్బంది పర్యాటక ప్రాంతమైన అమరగిరి వెళ్లే దారిలో డంప్ చేస్తున్నారు. దీంతో దుర్గంధం, పొగతో పర్యాటకులు, అమరగిరి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ గురువారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'కాలుష్య కోరల్లో తెలంగాణ ఊటీ' అనే కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసన్ పర్యాటకులు, గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా మున్సిపల్ సిబ్బందితో అమరగిరి పరిసర ప్రాంతాల్లో డంప్ చేసిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా అమరగిరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మల్లేశ్, చెంచు సంఘం నాయకులు, పర్యాటకులు నమస్తే తెలంగాణను అభినందించారు.

జేసీబీ సహాయంతో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

ఈవీఎం కమిషనింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి

- జిల్లా రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 25: ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి ఉదయ్‌కుమార్ సూచించారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో పార్లమెంట్ నియోజకవర్గంలోని 117 సెక్టోరియల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సెక్టోరియల్ అధికారులకు ఈవీఎంకు సంబంధించి కమిషనింగ్, సీలింగ్‌లపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు రుచేష్ జైవన్షి, కలెక్టర్ ఉదయ్‌కుమార్ పాల్గొని సందేహాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈవీఎంలపై శిక్షణ నిచ్చారు.

మహేశ్ మృతి ఎంతో బాధాకరం

- ఎమ్మెల్యే కశిరెడ్డినారాయణరెడ్డి

వెల్దండ, ఏప్రిల్ 25 : మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన వసంతపు మహేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానలో ఉన్న మహేశ్ భౌతికకాయానికి ఆయన నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట కొట్ర మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, నాయకులు రవీందర్‌రావు, శ్రీను యాదవ్, మోతిలాల్, సంజీవ్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, జంగయ్యయాదవ్ ఉన్నారు.

ఆర్ఎస్‌పీని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

వెల్దండ, ఏప్రిల్ 25 : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడే బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను ఆఖండ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ మండల నాయకులు ఆర్కేగౌడ్, ఏకుల శ్రీను అన్నారు. గురువారం ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల బాగోగులు తెలిసిన రిటైర్డ్ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిస్తే ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులను మోగించిందన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అచ్చంపేట ర్యాలీకి తరలిన నాయకులు

వంగూరు, ఏప్రిల్ 25 : అచ్చంపేట పట్టణంలో గురువారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ర్యాలీకి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజుతోపాటు నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు అంజి, నిరంజన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అర్థిక సాయం

ఊర్కొండ, ఏప్రిల్ 25 : మండలంలోని ఊర్కొండ పేట గ్రామానికి చెందిన ఎండీ ఉల్పత్ బేగం బుధవారం అనారోగ్యంతో సమస్యతో మృతి చెందారు. ఈ విషయం తెలిసి ఆయా పార్టీల నాయకులు పలువురు తమవంతుగా రూ. 22వేలు బాధిత కుటుంబానికి అర్థిక సాయం అందజేశారు. ఆర్థికసాయం చేసిన వారిలో ఊర్కొండ పేట మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, కాంగ్రెస్ నాయకులు అనిల్‌రెడ్డి, నాగోజి, బీజ